
manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 247 | శుక్రవారం | 21.03.2025




## జిల్లా పేరు మార్పు కోసం కుల సంఘాల పోరు

- స్వరాయి పాపన్న పేరు కోసం గౌడ సంఘం..
- చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని రజక సంఘం..
- ఠానునాయక్ పేరు కోసం గిరిజన సంఘం..
- తెర పైకి మరికొందరు మహనీయుల పేర్లు..
- మార్చొద్దంటున్న జిల్లా జేఏసీ

పోరాటాల పురిటి గడ్డ జనగామ.. ఎందరో మహనీయులు పుట్టిన ప్రాంతమిది.. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన నేల ఇది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ ముందుండి పోరాటాలు చేసిన ప్రాంతం జనగామ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, నల్లా నర్సింహులు, చుక్క సత్తయ్య, బమ్మెర పోతన, పాల్కూరు సోమనాథుడు వంటి ఎందరో మహనీయులకు జన్మనిచ్చిన నేల ఇది.. ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న జనగామ పేరును మార్చాలంటూ పలు కుల సంఘాలు తమ డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నాయి. సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెట్టాలని గౌడ సంఘాలు, నల్లా నర్సింహులు పేరు పెట్టాలని పద్మశాలీ సంఘాలు, జాటోతు ఠానునాయక్ పేరు పెట్టాలని గిరిజన సంఘాలు, చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని రజక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు చారిత్రక నేపథ్యం ఉన్న జనగామ పేరును ఎట్టి పరిస్థితుల్లో మార్చొద్దని.. 'జిల్లా పేరు మారిస్తే.. తల్లి పేరు మార్చినట్టే' అని జిల్లా జేఏసీ అంటోంది. మొత్తానికి జనగామ పేరుపై స్థానికంగా కొత్త జగడం మొదైంది. *- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*

2 లో




### జిల్లా పేరు మార్పు కోసం కుల సంఘాల పోరు

- స్వరాయి పాపన్న పేరు కోసం గౌడ సంఘం..
- చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని రజక సంఘం..
- రాను నాయక్ పేరు కోసం గిరిజన సంఘం..
- తెరపైకి మరికొందరు మహనీయుల పేర్లు..
- మార్చొద్దంటున్న జిల్లా జేఏసీ

పోరాటాల పురిటి గడ్డ జనగామ.. ఎందరో మహనీయులు పుట్టిన ప్రాంతమిది.. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన నేల ఇది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ ముందుండి పోరాటాలు నిర్వహించిన ప్రాంతం జనగామ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, నల్లా నర్సింహులు, చుక్క సత్తయ్య, బమ్మెర పోతన, పాల్కూరు సోమనాథుడు వంటి ఎందరో మహనీయులకు జన్మనిచ్చిన నేల ఇది.. ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న జనగామ పేరును మార్చాలంటూ పలు కుల సంఘాలు తమ డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నాయి. సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెట్టాలని గౌడ సంఘాలు, నల్లా నర్సింహులు పేరు పెట్టాలని పద్మశాలీ సంఘాలు, జాటోతు రానునాయక్ పేరు పెట్టాలని గిరిజన సంఘాలు, చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని రజక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు చారిత్రక నేపథ్యం ఉన్న జనగామ పేరును ఎట్టి పరిస్థితుల్లో మార్చొద్దని.. 'జిల్లా పేరు మారిస్తే.. తల్లి పేరు మార్చినట్టే' అని జిల్లా జేఏసీ అంటోంది. మొత్తానికి జనగామ పేరుపై స్థానికంగా కొత్త జగడం మొదైంది.

- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

## నేడు గౌడ సంఘం దీక్ష

- బహుజనలు సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి

**జనగామ జిల్లా** పేరు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రంలో గల గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు దీక్ష నిర్వహించను న్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయాలకతీతంగా గౌడ బంధువులు పాల్గొని విజయవంతం చేయగలరని, బహుజన నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించాలని గౌడ సంఘాల సమన్వయ వేదిక నాయకులు అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, కన్న పరశు రాములు గౌడ్, పల్సం సోమన్న గౌడ్ కోరారు. శుక్రవారం ఉదయం చౌరస్తాలో ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి 9 గంటలకు కలెక్టర్ కార్యాలయం ముందు దీక్షను ప్రారంభిస్తారు. సర్దార్ సర్వాయి పాపన్న వేషధారణ చేసిన నటుడు జైహింద్ గౌడ్‌తో పాటు అన్ని రంగాల్లో ఉన్న గౌడ్ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నట్టు తెలిసింది. కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన తర్వాత సాయంత్రం 3 గంటలకు దీక్ష విరమణ చేయనున్నారు.





## జనగామ జిల్లాకు రానునాయక్ పేరుపెట్టాలి

జనగామ జిల్లాకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జాటోతు రాణునాయక్ పేరు పెట్టాటని సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ మహేందర్, జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు భూక్యా రాజు డిమాండ్ చేశారు. గురువారం రానునాయక్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం జనగామ తాలూకా ప్రజల వీరోచిత పోరాటానికి ఆద్యం పోసిన తొలితరం విప్లవకారుడు రానునాయక్ అని కొనియాడారు. టాను నాయక్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ధర్మాపురం కేంద్రంగా తెలంగాణ సాయుధ రైతంగ పోరాటా అమరుడు రాణు నాయక్ స్మారక స్మృతి వనం ఏర్పాటు చేయాలని, రానునాయక్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పేరును రాణు నాయక్ యూనివర్సిటీగా నామకరణం చేయాలని, ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి దరవత్ రమేష్ నాయక్, జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ బానోత్ ప్రశాంత్, నర్మెట మండల ఉపాధ్యక్షుడు బానోత్ సుమన్, రఘునాథపల్లి మండల ఉప అధ్యక్షుడు మూడ నవీన్, మండల కార్యదర్శి భూక్య చంద్రశేఖర్, మూడ మల్లేష్, జిల్లా నాయకులు బానోతు రామన్న, రాజునాయక్, నరేష్ పాల్గొన్నారు.



## జనగామ పేరు మారిస్తే.. తల్లి పేరు మార్చినట్టే!

- జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు

జనగామ జిల్లా పేరును మార్చొద్దని జిల్లా జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని చౌరాస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అనంరతంరన జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లా పేరు మార్చే ఉద్యమాలు చేయొద్దని కుల సంఘాలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వం కూడా పేరు మార్చే చర్యలు చేపట్టొద్దని కోరారు. జనగామ అనే పేరు ఒక చారిత్రక నేపథ్యం ఉన్నదని, ఈ గడ్డపై ఎందరో మహనీయులు జన్మించారన్నారు. ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన ఈ ప్రాంతానికి జనగామ పేరు కొనసాగుతూ వస్తుందని, అటువంటి పేరును మార్చడం అంటే తల్లి పేరును మార్చడమే అవుతుందన్నారు. జనగామ జిల్లా పేరు మార్చాలని ఆలోచన ఏ కుల సంఘం కూడా చేయకూడదని జనగామ జేఏసీ పక్షాన చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్నట్టు రాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆసర్ల సుభాష్, వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్ల రావు, టీజీవీపీ పట్టణ అధ్యక్షుడు వెంపటి అజయ్, మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ అఫ్రోచ్ తదితరులు పాల్గొన్నారు.

Local News



# అంకెల గారడీగా బడ్జెట్

- చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి?
- అంబేద్కర్ అభయహస్తం అటుకెక్కినట్టేనా?
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు

**జనగామ, మన చౌరాస్తా :** 2025- 26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీలా ఉందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు అన్నారు. రూ.3,04,965 కోట్ల బడ్జెట్‌లో ఎస్సీ ఎస్‌డీఎఫ్ కింద రూ.40,231.61 కోట్లు కేటాయించారని, కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని, అంబేద్కర్ అభయహస్తానికి ఏటా రూ.750 కోట్ల కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని, బడ్జెట్‌ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి ఆయన డిమాండ్ చేశారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం జనగామ అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ నిరసనలో పాల్గొన్న స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌లో నూటికి 30 శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023-24 బడ్జెట్లో రూ.13,617 కోట్ల ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసన సభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు. ఈ ఏడాది ఖర్చు కానీ నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలన్నారు. దళితుల ఆవాసాలు, విద్యా, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్, జిల్లా అధ్యక్షుడు తోటి దేవదానం, జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లేర్ల లలిత, కళ్లెపు శైలజ, మబ్బు ఉప్పలయ్య, గడ్డం యాదగిరి, వివిధ మండలాల ప్రతినిధులు బోట్ల శ్రావణ్, అరూరి కృష్ణ, గండమల్ల మనోహర్, చిలుముల్ల భాస్కర్, ఎండి హసియా, మచ్చ సంధ్య, కాకర్ల రమేష్, చిరంజీవి లక్ష్మి, శోభ, కవిత లావణ్య మంజుల, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల నీటి విడుదల వినతి

బచ్చన్నపేట, మన చౌరస్తా : బచ్చనపేట మండలంలోని కట్కూర్, బండనగరం, విఎస్ ఆర్ నగర్, లక్ష్మాపురం, కేసిరెడ్డిపల్లి, కొడవటూరు, బంజారా గ్రామాల రైతుల బృందం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా.శాడగొండ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాదుల నీటి విడుదల కోసం నీటిపారుదల శాఖ ఈ ఈ మంగీలాల్‌ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, నీటి విడుదల కాకపోవడంతో ఎండిపోతున్న పంట పొలాలను చూపించి వారి గోడును వెల్లబోసుకున్నారు. ఆరుగాలం కష్టపడి వేసిన వరి పంట చేతికి వచ్చే ముందు ఎండిపోవడం చాలా బాధగా ఉందని, ఈ పంటలు ఎండిపోతే అప్పులతో కుటుంబ పోషణ కష్ట మవుతుందని వెంటనే దేవాదుల నీటిని బొమ్మకూరు నుంచి తపస్ పల్లికి వెళ్లే ఫేస్ 2 పైపు లైన్ లో నీటిని విడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఈ ఈనీటిని విడుదల చేయడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇండ్ల చంద్రమౌళి, బండ మల్లయ్య, బండ ఐలయ్య, సిద్ధులు,నిమ్మల కరుణాకర్, జంగిలి స్వామి, ఇండ్ల సిద్దిరములు, చిగుళ్ల ఓజయ్య, గౌడుగు బలసిద్దులు, నిమ్మల సాయి, చిక్కుడు బాలయ్య, నిమ్మల భాస్కర్, నిమ్మల బాగయ్య తదితరులు ఉన్నారు.





## పశు సంపదతో ఆర్థికాభివృద్ధి

**పాలకుర్తి, మన చౌరాస్తా:** పశుసంపదతో రైతులు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ సూచించారు. గురువారం మండల కేంద్రంలో శ్రీ గౌరీ గోశాల ఆధ్వర్యంలో 62 గోవులను ఆయన రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. శర్మ మాట్లాడుతూ.. గోశాలతో ఉచితంగా రైతులను ఆదుకోవడం అభినందనీయమన్నారు. గోవులను కాపాడుకొని వాటి రక్షణకు పాటుపడాలని సూచించారు. గోశాల నుండి ఉచితంగా తీసుకువెళ్లే గోవులను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గోవుల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు గోశాల గోవులను విక్రయించినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ, ఎస్ఐలు దూలం పవన్ కుమార్, యాకూబ్ హుస్సేన్, బిజెపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్, ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, బిజెపి జిల్లా నాయకులు దుంపల సంపత్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ ఏజెంట్లను నియమించండి : కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు బూత్ లెవల్‌లో తమ ఏజెంట్లను నియమించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. బూత్ లెవల్ ఏజెంట్ నియామకం, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 పైన గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 865 పోలింగ్ కేంద్రాలలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీ కి చెందిన బూత్ లెవల్ అధికారిని నియమించాలన్నారు. జనవరి 6 న ఓటరు జాబితాను అన్ని పోలింగ్ స్టేషన్ లలో అందుబాటులో పెట్టడం జరిగిందన్నారు. నవంబర్ 29 తరువాత నుండి ఇప్పటి వరకు కొత్తగా ఓటరు నమోదు కోసం అలాగే ఓటరు లిస్ట్ లో మార్పులు, చేర్పులు కోసం 3 నియోజకవర్గాల నుంచి 13,104 దరఖాస్తు లు వచ్చాయాన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో మన్సుర్, ఎలక్షన్ సెక్షన్ సూపర్‌ఇంటెండట్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నుంచి B.భాస్కర్, బీఆర్ఎస్ నుండి రావెల రవి, బీజేపీ నుండి ఎ.విజయ భాస్కర్, సీపీఎం నుండి రమేష్, బీఎస్పీ నుంచి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఓబుకేశ్వాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం వీరాంజని అధ్యక్షతన గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, సామాజికవేత్త కొమ్ము రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బయం లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు. కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, ప్రపంచ రికార్డు గ్రహీత మహ్మద్ అబ్బాస్, విద్యార్థి నాయకులు చిటుకుల అశోక్, ఆసర్ల సుభాష్, తుంగ కౌశిక్, ఎర్త్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ నరేష్, పీఈటీ ప్రవీణ్, సైన్స్ కో ఆర్డినేటర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుడికి మాతృవియోగం

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జ్యోతి భాస్కర్ తల్లి జ్యోతి అంజమ్మ కరంట్ షాక్ తో మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు. జ్యోతి భాస్కర్‌ను పరామర్శించి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యాన్ని నింపారు . పరామర్శించిన వారిలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అరవింద్ రెడ్డి, జిల్లా సందీప్, క్రాంతి, జంగిడి సిద్దులు, హరికృష్ణ, కర్రే, నరేష్, అఖిల్ మాల ఉన్నారు.






# టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ వేడుక



**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ వేడుకను నిర్వహించారు. ఈ ఇఫ్తార్ వేడుకకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరు కాగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెలాఖరులో రంజాన్, ఉగాది పండగలు ఒకే రోజు వ్యవధిలో ఉన్నందున ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల అమల్లోనే కాకుండా... గవర్నర్, సీఎం పర్యటన కార్యక్రమాలను కూడా విజయవంతంగా పూర్తిచేయడంలో అన్ని శాఖల అధికారులు ఎంతగానో కృషి చేశారన్నారు. ఇటువంటి వేడుకల వల్ల అధికారుల మధ్య స్నేహపూర్వక సత్సంబంధాలు నెలకొంటాయాని తెలిపారు. అదే విధంగా కుటుంబ సభ్యులుగా మెలగడానికి ఇలాంటి వేడుకలు గొప్ప అవకాశమని వెల్లడించారు. ఈ సందర్భంగా మత పెద్ద అబ్దుల్ హఫీజ్, కలెక్టరేట్ ఉద్యోగులతో కలిసి కలెక్టర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరాం, టీఎన్జీఓస్ అధ్యక్షుడు ఖాజా, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.










'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812